# సాంఘిక అధ్యయన బోధన ఉద్దేశాలు, విలువలు

1. ఓ పనిని చేపట్టే ముందు తీసుకునే నిర్ణయం?

జ. ఆశయం

2. గమ్యాన్ని చేరడానికి ఉపకరించేది?

జ. ఆశయం

3. ఓ పనిని ఎందుకు చేయాలి? చేయడం వల్ల లాభమేంటి? అనే ప్రశ్నలకు సమాధానం ఇచ్చేది?

జ. ఆశయం

4. సాంఘిక అధ్యయనం మానవుడు, అతని సాంఘిక భౌతిక పరిసరాలు, మానవ సంబంధాల గురించి తెలియజేస్తుంది అని చెప్పింది?

జ. జాన్‌లి మైకేల్స్

5. విద్య, సాంఘిక అధ్యయనాల ఆశయం?

జ. మానవులను ప్రజాస్వామ్య పౌరులుగా తీర్చిదిద్దడం

6. విద్య మానవుని శారీరక, మానసిక అభివృద్ధికి దోహదం చేయాలని చెప్పిన శాస్త్రవేత్త?

జ. ప్లేటో అనే గ్రీకు శాస్త్రవేత్త(తన రిపబ్లిక్ అనే పుస్తకంలో)

7. పాఠశాల్లో సాంఘిక అధ్యయనాల బోధన ముఖ్య ఆశయం?

జ. విద్యార్థులు తమ శక్తి సామర్థ్యాలను అభివృద్ధి చేసుకోవడంతో పాటు ప్రజాస్వామ్య సమాజంలో ఉత్తమ పౌరులుగా ఉండడానికి

8. సాంఘిక అద్యయన బోధన ఉద్దేశాల రకాలు?

జ. 2 రకాలు 1. సాధారణ ఆశయాలు 2. లక్ష్యాలు

9. దేని ద్వారా విద్యార్థుల్లో అభిలషణీయమైన ప్రవర్తనా నియమావళుల్లో మార్పులు కలుగుతాయి?

జ. అభ్యసన

10. తరగతిలో బోధనాభ్యసన కార్యకలాపాల ద్వారా విద్యార్థుల్లో వచ్చే మార్పులే?

జ. అభ్యసనా ఫలితాలు

11. విద్యార్థుల్లో వచ్చే ప్రవర్తనా భేదాలే?

జ. నిర్దిష్ట లక్ష్యాలు లేదా స్పష్టీకరణలు

12. బోధనా విధానానికి మార్గదర్శకత్వం వహించడమే కాక బోధనానుభవాలను అందించడానికి, మూల్యాంకనా సాధనాలు నేర్పించడానికి ఉపాధ్యాయుడికి ఉపకరించేవి?

జ. నిర్దిష్ట లక్ష్యాలు

13. విశాలమైన పరిధి లేదా భావం కలిగి సాధారణ అర్థంలో ఉపయోగించింది?

జ. ఆశయాలు

14. ఓ ప్రత్యేక అంశానికి సంబంధించింది?

జ. లక్ష్యాలు

15. ఉద్దేశాల్లో భాగం?

జ. లక్ష్యాలు

16. ఉద్దేశాల నుంచి ఆవిర్భవించేవి?

జ. లక్ష్యాలు

17. కచ్చితంగా విద్యార్థులు చేసే పనులను సూచిస్తాయి, కాని వారి అభ్యసనానుభవాలను కాదు?

జ. లక్ష్యాలు

18. విద్యా విధానం లక్ష్యాలవైపు పయనిస్తున్నప్పుడు ఆ మార్గంలో ఆచరణ ద్వారా సాధించ గలిగే స్థాయిని సూచించే బిందువు?

జ. లక్ష్యం

19. బోధనా అభ్యసన అనుభవాల ద్వారా విద్యార్థుల్లో కలిగే బాహ్య మానసిక పరివర్తన, అతడు చేయగలిగే కార్యక్రమాలను సూచించే క్రియాత్మక విధులే?

జ. స్పష్టీకరణాలు

20. విద్యార్థుల్లో అవగాహనను, విశ్వ సోదర భావాన్ని పెంపొందించేది?

జ. ఆశయం

21. విద్యార్థులు ప్రపంచ పటంలో వివిధ దేశాల ఉనికిని గుర్తించేది?

జ. లక్ష్యం

22. విద్యా విధానంలో మార్గదర్శక సూత్రాలు?

జ. ఆశయాలు

23. పాఠశాల విద్యా పరిధిలో వీలు కానిది?

జ. ఆశయాలు

24. చివరి స్థానాన్ని సూచించేవి?

జ. లక్ష్యాలు

25. ఎప్పటికప్పుడు సాధించేవి, తాత్కాలిక సాధితాలు?

జ. లక్ష్యాలు

26. మొత్తం విద్యా విధానానికి సంబంధించినవి?

జ. ఆశయాలు

27. ఆశయాల నుంచి ఆవిర్భవించి విషయాన్ని బట్టి మారేవి?

జ. లక్ష్యాలు

28. విశాల పరిధిని, దృక్పథాన్ని కలిగి ఉండేవి?

జ. ఆశయాలు

29. ఆశయాలు సాధించడానికి దోహదం చేసేవి?

జ. లక్ష్యాలు

30. ఉపాధ్యాయుడు పాఠ్య విషయాన్ని, బోధనా పద్ధతిని ఎన్నుకోవడంలో కీలక పాత్ర వహించేవి?

జ. లక్ష్యాలు

31. విద్యా విధానంలో అనుసరణీయ మార్గాలను తెలుసుకొని దానికి అనుగణమైన విషయాన్ని ఎంపిక చేసుకోవడానికి మార్గదర్శకాలు?

జ. లక్ష్యాలు

32. విద్యా విధానంలో మార్గదర్శకాలను ఏర్పరచేవి?

జ. లక్ష్యాలు

33. ఉపాధ్యాయుడికి బోధనా ప్రణాళిక ఏర్పరచు కోవడానికి తోడ్పడేవి?

జ. లక్ష్యాలు

34. విద్యార్థుల అధ్యయనాన్ని నియంత్రించేవి?

జ. లక్ష్యాలు

35. మూల్యాంకనా నమూనాలను, సూత్రాలను ఏర్పర్చేవి?

జ. లక్ష్యాలు

36. మూల్యాంకనం చేయడం ద్వారా సవరించు కోవడానికి వీలు కల్పించేవి?

జ. లక్ష్యాలు

37. ఉపాధ్యాయుడు ఆత్మవిమర్శ చేసుకొని ప్రగతిని సాధించడానికి వీలు కల్పించేవి?

జ. లక్ష్యాలు

38. బోధనాభ్యసన కార్యక్రమం అనే సముద్రంలో ప్రయాణం చేయడానికి చుక్కాని వంటివి?

జ. బోధనా లక్ష్యాలు

39. సమాజ ఆవిర్భావం, ప్రాచీన కాలం నుంచి సమాజం వివిధ దశల్లో చెందిన, చెందుతున్న పరిణామాల గురించి తెలియజేసేది?

జ. సాంఘిక అధ్యయనం

40. ఏ అధ్యయనం ద్వారా విద్యార్థి భారతదేశ సంస్కృతి వారసత్వాన్ని అభినందిస్తాడు?

జ. సాంఘిక అధ్యయనం

41. ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలను వర్తమాన కాలానికి సరిచూసి, అప్రస్తుత దానిని వదిలి, అవసరమైన దానిని గుర్తించి ఆచరించడానికి నవ సమాజ నిర్మాణం చేపట్టడానికి దోహదం చేసేది?

జ. సాంఘిక అధ్యయన బోధన ఆశయం

42. సామాజిక అధ్యయనం, సాంఘిక అధ్యయనం, విద్యార్థిని సామాజంలోకి తెచ్చి సామాజిక నడవడికను పెంపొందించడం?

జ. సాంఘిక శాస్త్ర బోధన ముఖ్య ఆశయం

43. సాంఘిక, భౌతిక పరిసరాలను అర్థం చేసుకోవడానికి తగిన జ్ఞానం, అవగాహన, సామర్థ్యం, అభిరుచులు సంపాదించడానికి తోడ్పడడం?

జ. సాంఘిక అధ్యయన బోధన ఆశయం

44. మానవ ప్రవర్తన, మానవ సంబంధాలను నియంత్రణ చేసే ఆర్థిక, సాంఘిక రాజకీయ విలువల గురించి అవగాహన పెంపొందించడం?

జ. సాంఘిక అధ్యయన బోధన ఆశయం

45. సంపూర్ణ మూర్తిమత్వాన్ని పెంపొందించడానికి తగిన అర్హతలు, అభిరుచులను పెంపొందించడం?

జ. సాంఘిక శాస్త్ర బోధన ఆశయం

46. విద్యార్థుల్లో నా ఊరు, నా జాతి, నాదేశం, నా ప్రపంచం అనే భావన కలుగ జేయడం?

జ. సాంఘిక అధ్యయన బోధన ముఖ్య ఆశయం

47. విరామ కాలాన్ని సద్వినియోగం చేసుకునేలా చేయాలనేది?

జ. సాంఘిక శాస్త్ర బోధన ఆశయం

48. ప్రపంచ శాంతికి, వివిధ దేశాల సహకారం, సత్సంబంధాల ఆవశ్యకతను తెలియ జేయడం?

జ. సాంఘిక శాస్త్ర బోధన ముఖ్య ఆశయం

49. బాల బాలికలు తమ సామాజిక, సాంస్కృతిక పరిసరాలను పరిశీలించడానికి తోడ్పడడం?

జ. ప్రాథమిక పాఠశాలలస్థాయి బోధన ఆశయం

50. శ్రమ విలువను తెలియజేసి శ్రమ గౌరవాన్ని పెంపొందించడం?

జ. ప్రాథమిక పాఠశాలల స్థాయి బోధన ఆశయం

51. మనమంతా సంఘటితంగా కృషిచేసి నవ సమాజ నిర్మాణానికి పాటు పడుతున్నాం అనే అవగాహన కలుగ జేయడం?

జ. ప్రాథమిక పాఠశాలల స్థాయి బోధన ఆశయం

52. వివిధ మతాలు, మత సంస్థలు, మతారాధనల పట్ల గౌరవం సహనం కలిగి ఉండేలా చేయడం?

జ. ప్రాథమిక పాఠశాలల స్థాయి బోధన ఆశయం

53. ప్రపంచ దేశాల్లో భారతదేశానికి ఓ ప్రత్యేక స్థానం ఉంది అని గ్రహింపచేయడం?

జ. ప్రాథమిక పాఠశాలల స్థాయి బోధన ఆశయం

54. మనదేశ సాంస్కృతిక వారసత్వ అభివృద్ధికి వివిధ సంస్కృతుల తోడ్పాటు పట్ల అభినందన?

జ. మాధ్యమిక స్థాయి సాంఘిక అధ్యయనాల బోధనా ఆశయం

55. మానవ చరిత్ర పరిణామ సంబంధాలైన ప్రత్యేక దేశాల అధ్యయనానికి అవకాశం కల్పించడం?

జ. మాధ్యమిక స్థాయి సాంఘిక అధ్యయనాల బోధనా ఆశయం

56. మానవ జాతి అభివృద్ధిపై వివిధ సంస్కృతుల ప్రభావాన్ని అవగాహన చేసుకోవడం?

జ. మాధ్యమిక స్థాయి సాంఘిక అధ్యయనాల బోధన ఆశయం

57. భౌగోళికంగా భిన్నత్వం కలిగిన ప్రాంతాలు పరస్పరాధార సూత్రంపై అభివృద్ధిని సాధిస్తాయనేది?

జ. మాధ్యమిక స్థాయి సాంఘిక అధ్యయనాల బోధన ఆశయం

58. భౌగోళికాంశాల అవగాహన ద్వారా విద్యార్థులు చేయగలిగేది?

జ. సాధారణీకరణలు

59. సామాజిక కార్యకలాపాల్లో క్రియాశీలకంగా పాల్గొనే సమర్థులైన పౌరులను తయారుచేయడమనేది?

జ. పౌరశాస్త్ర బోధన ఆశయం **లేదా** మాధ్యమిక స్థాయి సాంఘిక అధ్యయనాల బోధన ఆశయం

60. ప్రపంచ శాంతిని కాపాడటంలో ఐక్యరాజ్య సమితి పాత్రను అభినందించడం అనేది?

జ. పౌరశాస్త్ర బోధన ఆశయం **లేదా** మాధ్యమిక స్థాయి సాంఘిక అధ్యయనాల బోధనా ఆశయం

61. దైనందిన జీవితంలో ఎదురయ్యే ఆర్థిక సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొని పరిష్కరించుకోగల నైపుణ్యాన్ని పెంపొందించడం?

జ. అర్థ శాస్త్ర బోధన ఆశయం **లేదా** మాధ్యమిక స్థాయి సాంఘిక శాస్త్ర అధ్యయనాల బోధన ఆశయం

62. భావి జీవన మార్గాన్ని నిర్ణయించుకోవడం?

జ. అర్థ శాస్త్ర బోధన ఆశయం **లేదా** మాధ్యమిక స్థాయి సాంఘిక అధ్యయనాల బోధన ఆశయం

63. ప్రస్తుత ఆర్థిక విధానాలను పరిశీలించి వాటిని అవగాహన చేసుకునే నైపుణ్యం కలుగ జేయడం?

జ. అర్థశాస్త్ర బోధన ఆశయం

64. సామాజిక బాధ్యతలో క్రియాశీలంగా ఉండే వివేచన కలిగిన పౌరులను తయారు చేయడం?

జ. అర్థశాస్త్ర బోధన ఆశయం **లేదా** మాధ్యమిక స్థాయి సాంఘిక అధ్యయనాల బోధన ఆశయం

65. వ్యక్తిగతబాధ్యత, విశాలదృక్పథం, భావపరిపక్వత, రసానుభూతి వంటి వాటిని అభివృద్ధి పరచడం?

జ. అర్థ శాస్త్ర బోధన ఆశయం **లేదా** మాధ్యమిక స్థాయి సాంఘిక అధ్యయనాల బోధన ఆశయం

66. దేశభక్తి, ధైర్యం, సహకారం, సహనం మొదలైన అభిలషణీయమైన వైఖరులు కలిగించడం?

జ. అర్థ శాస్త్ర బోధన ఆశయం **లేదా** మాధ్యమిక స్థాయి సాంఘిక శాస్త్ర అధ్యయన బోధన ఆశయం

67. సాంఘిక జీవనానికి అవసరమైన నైపుణ్యాల అభివృద్ధి?

జ. అర్థశాస్త్ర బోధన ఆశయం **లేదా** మాధ్యమిక స్థాయి సాంఘిక శాస్త్ర బోధన ఆశయం

68. శాస్త్రీయ దృక్పథం, విచక్షణాత్మక ఆలోచనలు కలిగి ఉండడం, కాలం విలువ గ్రహించడం?

జ. అర్థశాస్త్ర బోధన ఆశయం **లేదా** మాధ్యమిక స్థాయి సాంఘిక శాస్త్ర మౌలిక ఆశయం